# కోల్పోయిన అవకాశాలు

## చదువుటకు నియమించినవి #28

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం.
   A. శుక్రవారం మధ్యాహ్నం: బేతనియకు చేరుకొనడం (యోహాను 11:55–12:1).
   B. శనివారం సాయంత్రం: బేతనియలో విందు భోజనం (మత్తయి 26:6–13; మార్కు 14:3–9; యోహాను 12:2–11).
   C. ఆదివారం ఉదయం: విజయోత్సవముతో యెరూషలేము ప్రవేశం (మత్తయి 21:1–11; మార్కు 11:1–11; లూకా 19:29–44; యోహాను 12:12–19).
   D. సోమవారం: అంజూరపు చెట్టును శపించడం, దేవాలయాన్ని శుద్ధీ కరించడం, గుడ్డి, కుంటివారిని స్వస్థ పరచడం (మత్తయి 21:12–19; మార్కు 11:12–19; లూకా 19:45–48; 21:37, 38).
   E. మంగళవారం: "ప్రశ్నల మహా దినం".
      1. పరిచయం: ఎండిపోయిన అంజూరపు చెట్టు (మత్తయి 21:20–22; మార్కు 11:20–26).

### పరిచయం

నా ప్రసంగంలో మెయిన్ పాయింటుకు రాకముందు, అప్పుడప్పుడు, ఆ అంశానికి సంబంధించి పలు విషయాలు తేటపరచవలసియుంటుంది. వాటిని దాటిపోయిన తరువాత, కొన్నిసార్లు నేను ఆగి, "అది నా ప్రసంగానికి పరిచయం" అంటాను. ఇప్పుడు ఈ మాటలతో కళ్ళు విశాలమౌతాయి, దిగ్భ్రాంతి కలుగుతుంది. ఎందుకంటే ప్రసంగం కోసం కేటాయించబడిన సమయంలో ఎక్కువ భాగం అయిపోయింది. క్రీస్తు జీవితం మనం చదవడం కూడా అలాటిదే. మనగత పాఠం, "పరిచయాన్ని" ముగించింది, ఇప్పుడు మనం "మెయిన్ పాయింటుకు" వచ్చాం!

అవసరమైన సత్యాలు సువార్త రచనల తొలి భాగంలోనే బోధింపబడ్డాయి. అయినా, ఈ విషయంలోని ప్రాథమిక ఉద్దేశం, ప్రభువు వ్యక్తిగతమైన పరిచర్యలో చివరి కొద్ది దినాలకు మనలను సిద్ధపరచడమే. అది ఆయన మరణ, పునరుత్థానాలతో శిఖరాగ్రము నంటింది. "లోకాన్ని మార్చిన ఎనిమిది దినాలు" అని Richard Rogers అన్నాడు.[2] దాదాపుగా మూడింట ఒకవంతు సువార్త రచనలు ఈ ఎనిమిది దినాల మీదనే గడిచాయి.[3] ప్రత్యేకించి, యోహాను క్రీస్తు జీవనాంతము మీద కేంద్రీకరించాడు. తన రచనలోని 21 అధ్యాయాలలోను దాదాపుగా సగము వరకు ప్రభువు బేతనియకు చేరుకున్న తరువాత

సంగతులకే అర్పించాడు.

భూమిమీద క్రీస్తు ప్రభువు చివరి దినాలు "యెరూషలేములో క్రీస్తు పరిచర్య" అని ఆలోచింపవచ్చు. (మనకు తెలిసినంతమట్టుకు) అంతకు ముందు ఎన్నడు యిప్పటివలె తన సమయాన్నీ శక్తిన్నీ క్రీస్తు ఆ పట్టణంలో ధారపోయలేదు. ఇశ్రాయేలు దేవుని సంకల్పము వైపుకు[4] తిరుగునట్టు - యెరూషలేమును దాని నాయకులను - వారి ద్వారా దేశమంతటిని త్రిప్పడానికి ఇది ఆయన మేళవించి చేసిన చివరి ప్రయాస. కాని దురదృష్టకరంగా అదంతా వ్యర్థ ప్రయాసగా మారింది.

## విశ్వసించు అవకాశము

## (మత్తయి 26:6-13; మార్కు 14:3-9; యోహాను 11:55-12:11)

"లోకాన్ని మార్చిన ఆ ఎనిమిది దినములకు" యోహాను ముందు మాటను పలికాడు. అంటే, "యూదులకు పస్కాపండుగ సమీపమైయుండెను" అని అతడు సూచించాడు (యోహాను 11:55ఎ). ద్వారబంధముల మీద గొర్రెపిల్ల రక్తపు గురుతును చూచి దేవుడు ఐగుప్తులో ఇశ్రాయేలీయుల యిండ్లను దాటిపోయిన సంఘటనకు జ్ఞాపకార్థముగా జరిగించునదియే ఈ పస్కా (నిర్గమ. 12:1-28).[5] ఈ "పస్కాపండుగ" సమయంలో, నిర్గమమునకు ఆరంభములో ఇశ్రాయేలీయులు చేసినట్టే, పస్కాపశువు[6] వధింపబడుతుంది. "నిర్దోషమును నిష్కళంకమునగు" "దేవుని గొఱ్ఱెపిల్ల"ను వధించడానికి యింతకంటె తగిన నమయం మరొకటి ఉండదు (1 పేతురు 1:19; యోహాను 1:29).

"గనుక అనేకులు తమ్మును తాము శుద్ధిచేసికొనుటకై పస్కా రాకమునుపే పల్లెటూళ్లలోనుండి యెరూషలేమునకు వచ్చిరి" అని యోహాను గుర్తించాడు (యోహాను 11:55బి). ఆత్మసంబంధమైన సందర్భాలకు ముందు (నిర్గమ. 19:10, 11 చూడు), ఆచార సంబంధమైన శుద్ధీకరణ కోరబడింది, పస్కా పండుగతో సహా (2 దినవృ. 30:13-20, ప్రత్యేకించి 17వ వచనం చూడు). ఆచార సంబంధమైన అపవిత్రులకు పస్కా భోజనాన్ని చేయ వీలులేకుండినది (యోహాను 18:28 చూడు). జనులు గుంపులు గుంపులుగా యెరూషలేములోనికి వచ్చిపడడం వలన,[7] ఈ శుద్ధీకరణ కార్యక్రమం దినాల కొలది జరుగుతూ ఉంటుంది. గనుక అందులో పాలుపొందుటకు పాత్రులైయుండడానికి యాత్రికులు ముందుగా వస్తారు. ఈ పాఠంలో ప్రస్తావించబడిన "పెద్దగుంపులు" పండుగ కొరకు సిద్ధపడడానికి వస్తున్న యాత్రికులే.

యోహాను ప్రకారం, అలా వచ్చినవారు, "యేసును వెదకుచు దేవాలయములో నిలువబడి - మీకేమి తోచుచున్నది? ఆయన పండుగకు రాడా యేమి? అని ఒకనితో ఒకడు చెప్పుకొనిరి" (యోహాను 11:56). లాజరును లేపిన (బ్రదికించిన) పలు వారాలకు ముందే క్రీస్తును చంపించాలని అధికార పూర్వకంగా మతాధికారులు నిర్ణయం తీసికొన్నారు (యోహాను 11:1-53), అది బాగా వేడెక్కింది (యోహాను 12:17-19). "ప్రధాన యాజకులును పరిసయ్యులును ఆయన ఎక్కడ ఉన్నది ఎవనికైనను తెలిసియున్నయెడల తాము ఆయనను పట్టుకొన గలుగుటకు తమకు తెలియజేయవలెనని ఆజ్ఞాపించి

యుండిరి" (యోహాను 11:57).[8] బహిరంగమైన నోటిసులు యెరూషలేములోను చుట్టుపట్ల గ్రామాలలో అంటించియుండవచ్చునట.[9] ప్రజలు యేసును చూడ నపేక్షించుచున్నారు, కాని ఆ అపాయపు వెలుగులో, ఆయన ఈ పండుగకు రాడేమోనని వారు అనుకుంటున్నారు. యెరికోనుండి ఆయన ప్రయాణం చేస్తున్న సమయంలో ప్రభువు కొరకు వేచియున్న ఉద్రిక్త పరిస్థితినే యోహాను ఈ విధంగా సూచించాడు.[10]

**అవకాశము అనుగ్రహించబడింది (మత్తయి 26:6–13; మార్కు 14:3–9; యోహాను 12:1–9, 11)**

ప్రభువువారు "బేతనియకు పస్కాపండుగకు ఆరు దినములు ముందుగా వచ్చెను" (యోహాను 12:1).[11] యెరూషలేమునకు "రెండు మైళ్లు" దూరములోనున్న (యోహాను 11:18),[12] బేతనియాలో మరియ, మార్త, లాజరు అనువారు నివసించారు (యోహాను 11:1). అక్కడ ప్రభువు కొద్దికాలం ముందు లాజరును బ్రదికించారు (యోహాను 11:2–46; 12:1). సూర్యాస్తమయానికి కొంచెం ముందుగా శుక్రవారం ఆయన బేతనియకు చేరియుండవచ్చు.[13]

తన స్నేహితులను దర్శించడంలోను, స్థానిక సమాజమందిరానికి హాజరవ్వడంలోను సబ్బాతు దినాన్ని ప్రభువు శాంతంగా గడిపియుండవచ్చు. అప్పుడు, శనివారం సాయంత్రం, సబ్బాతు దినము అంతమై, యూదుల వారములోని తొలిదినపు ఆరంభమందు[14] "అక్కడ వారు ఆయనకు విందు చేసిరి" (యోహాను 12:2ఎ). భోజనము "కుష్ఠరోగియైన సీమోను" యింట ఏర్పాటు చేయబడింది (మత్తయి 26:6; మార్కు 14:3). గతములో కుష్ఠరోగియైయుండి, ప్రభువుచే అతడు బాగుచేయబడినవాడై యుండవచ్చు.[15] "అది" క్రీస్తును లాజరును గౌరవించడానికి చేసిన విందులా ఉంది (యోహాను 12:2బి, 9).

భోజన సమయములో, ప్రభువుకు అత్తరుపూసే మరియ కథ హృదయాన్ని తాకుతుంది.[16] ఆ పని నిమిత్తము అక్కడ ఉన్నవారిలో ఒకడు మరియను విమర్శించాడుగాని,[17] ప్రభువు ఆమెకు ఉన్నతమైన ఘనతను ప్రసాదించారు:

> – ఈమె జోలికి పోకుడి; ఈమెను ఎందుకు తొందరపెట్టుచున్నారు? ఈమె నాయెడల మంచి కార్యము చేసెను. బీదలు ఎల్లప్పుడును మీతోనే యున్నారు, మీకిష్టమైనప్పుడెల్ల వారికి మేలు చేయవచ్చును; నేను ఎల్లప్పుడును మీతో ఉండను. ఈమె శక్తికొలదిచేసి, నా భూస్థాపన నిమిత్తము నా శరీరమును ముందుగా అభిషేకించెను. సర్వలోకములో ఎక్కడ ఈ సువార్త ప్రకటింపబడునో అక్కడ ఈమె చేసినదియు జ్ఞాపకార్థముగా ప్రశంసింపబడుననియు మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను (మార్కు 14:6–9; మత్తయి 26:10–13).[18]

ప్రభువైన యేసును, లాజరును ఆ విందులో ఉన్న సంగతి వ్యాపించింది. వారిద్దరిని చూడాలని జనుల గుంపులు యెరూషలేమునుండి కూడా వచ్చారు (యోహాను 12:9). క్రీస్తు శక్తిని ప్రత్యక్ష సాక్ష్యముగా చూసే అవకాశం వారికనుగ్రహింపబడింది. దానికి ప్రతిఫలంగా "యూదులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి" (యోహాను 12:11).

**అవకాశము తిరస్కారించబడినది (యోహాను 12:10, 11)**

యూదా మతనాయకులు సయితం ఆ సంభవంచే తాకబడియుండవలసింది. దానికి బదులు, ప్రజాభిమానపు మంటలు సయితం ద్వేషపు నిప్పులనే కక్కాయి.[19] సన్‌హెడ్రిన్‌కు కలిగిన తీవ్రమైన అసూయ, వారి అధికారిక తీర్మానములో విదితమైంది. "అతనిని బట్టి యూదులలో అనేకులు తమవారిని విడిచి యేసునందు విశ్వాసముంచిరి గనుక ప్రధానయాజకులు లాజరును కూడ చంపనాలోచనచేసిరి" (యోహాను 12:10, 11). సమాధిలో పడియుండడానికి బదులు, బయట తిరగడం తప్ప లాజరు చేసిన దోషమేమి లేదు. అయితే అతనిని ముంచుకొచ్చే ఆపదగా వారు చూచారు–గనుక అతడు చావవలసి యుంది అంతే.[20]

## స్తుతించుటకు అవకాశం
## (మత్తయి 21:1-11; మార్కు 11:1-11; లూకా 19:29-44; యోహాను 12:12-19)

"మరునాడు" (యోహాను 12:12ఎ),[21] మధ్యాహ్నం తరువాత కావచ్చు (మార్కు 11:11 చూడు), ప్రభువైన యేసు బేతనియనుండి యెరూషలేమునకు ఆ రెండు మైళ్లదూరం పయనించారు. "విజయోత్సవపు ప్రవేశము"ని పట్టణంలో ఆయన ప్రవేశించే/ఈ సమయాన్ని సాధారణంగా వర్ణిస్తారు. సువార్త రచయితలు నలుగురు ఈ సంఘటనను దాఖలు చేస్తారు, అది దాని ప్రాముఖ్యతను సూచిస్తుంది.[22]

## అవకాశము యివ్వబడింది (మత్తయి 21:1-11; మార్కు 11:1-11; లూకా 19:29-38; యోహాను 12:12-18)

ఆ దినమున ఉత్సాహము మిన్నునంటునంతగా విరాజిల్లింది. ప్రభువు బేతనియను విడిచి వెళ్లుతుండగా, ఉల్లాసంతో కూడిన జనసమూహం చేత ఆయన చుట్టబడియుండ వచ్చు (మత్తయి 21:9; మార్కు 11:9). బేతనియ దాటి, ఒలీవ కొండ చరియలో బేత్పగే అనే చిన్నగ్రామముంది (మత్తయి 21:1; మార్కు 11:1; లూకా 19:29).[23] గాడిదను గాడిదపిల్లను కనుగొనుటకు తన శిష్యులలో యిద్దరికి ఆజ్ఞలు జారీచేసి వారిని సమీప గ్రామానికి ప్రభువు పంపారు (మత్తయి 21:1–3).[24] వారు ఆ రెండు జంతువులను ప్రభువు నొద్దకు తెచ్చి వారి బట్టలను వాటిమీద పరచారు (మత్తయి 21:6, 7).

క్రీస్తు గాడిదపిల్లను తన వాహనంగా చేసికొన్నారు.[25] నేను పెరిగిన చోట గుర్రాల స్వారి చేయడం ఒక సాధారణమైన కార్యం. గాడిదపై స్వారి చేయడం హాస్యాస్పదంగా ఉండవచ్చు. ఈ జంతువులను యూదులు వేరుగా చూచారు. ప్రత్యేకమైన సందర్భాలలో యువరాజులు సయితం గాడిదమీద స్వారిచేశారు.[26] గుర్రము యుద్ధమునకు గురుతుగా చూడబడింది (యోబు 39:19–25), గాడిద సమాధానమునకు గురుతుగా చూడబడింది.

సమాధానకర్తయగు అధిపతి గాడిదపై పయనించడం ప్రవచనపు నెరవేర్పయి యుంది (మత్తయి 21:4, 5; యోహాను 12:14, 15).[27]

బారవాహకపు పశువును ప్రభువు ఎక్కగా, జన సమూహములు తమ బట్టలను చెట్టుకొమ్మలును రోడ్డుపొడుగున పరచారు (మార్కు 11:8).[28] వారి కేకలు కొండ నుండి కొండకు ప్రతిధ్వనించాయి.

> దావీదు కుమారునికి జయము[29]
> ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక
> సర్వోన్నతమైన స్థలములలో జయము అని కేకలు వేయుచుండిరి ... (మత్తయి 21:8).
>
> వచ్చుచున్న మన తండ్రియైన దావీదు రాజ్యము స్తుతింపబడును గాక
> సర్వోన్నతమైన స్థలములో జయము (హోసన్న) (మార్కు 11:10).
>
> –ప్రభువు పేరట వచ్చు రాజు స్తుతింపబడునుగాక పరలోకమందు సమాధానమును
> సర్వోన్నతమైన స్థలములలో మహిమయు ఉండును గాక (లూకా 19:38).

యెరూషలేమునకు తిరిగి వచ్చిన యాత్రికులు పాడిన స్తుతిగీతం కీర్తన. 118,[30] నుండి ఎక్కువ భాగం వచ్చింది.[31] వారి మాటలు మెస్సీయాకు సంబంధించిన పదజాలంతో నిండియుంది: "దావీదు కుమారునికి ... దావీదు రాజ్యమునకు ... ప్రభువు పేరట వచ్చుచున్న రాజు" మొదలైనవి క్రీస్తును రాజుగా అభిషేకించడానికి ప్రజలు రెండవ సారి పూనుకున్నారు (యోహాను 6:15 చూడు).

క్రీస్తు రాజు యెరూషలేము సమీపమునకు వచ్చియున్నాడన్న సంగతి విని, "ఖర్జూరపు మట్టలు[32] పట్టుకొని ఆయనను ఎదుర్కొన బోయి (యోహాను 12:12, 13, 17, 18)– జయము, ప్రభువు పేరట వచ్చుచున్న ఇశ్రాయేలు రాజు స్తుతింపబడును గాక అని కేకలు వేసిరి" (యోహాను 12:12, 13).

### అవకాశము తృణీకరించబడింది

**(లూకా 19:39–44; యోహాను 12:19)**

తన్ను రాజుగా చేసే భావనను గతంలో క్రీస్తు నిరాశపరచారు (యోహాను 6:15). అయితే ఈ ఉత్సాహకరమైన ప్రదర్శనకు ఆయన ఎందుకు సమ్మతించారు? ప్రవచనము నెరవేర్చబడనిచ్చుటకు ఆయన దీన్ని చేసినట్టు లేఖనం చెప్తుతోంది (మత్తయి 21:4). తన్ను మెస్సీయాగా అంగీకరించేలా యెరూషలేమును (ప్రత్యేకించి దాని అధికారులు) ఒప్పించే చివరి ప్రయత్నానికి, అది మరియొక కారణమై యుండవచ్చు.

అయితే యూదా మత నాయకులకు, అది జారిపోయిన మరియొక తరుణమైయుంది. యేసే క్రీస్తయి యుంటాడా అనే అవకాశాన్ని సహితం వారు ఆలోచించడానికి యిష్టపడని వారైయున్నారు. వారి ప్రత్యుత్తరము రెండు రకాలుగా ఉంది:[33] మొదటిది "–బోధకుడా, నీ శిష్యులను గద్దింపుమని" వారు ఆయనకు ఫిర్యాదు చేశారు (లూకా 19:39). అంటే

ఆ కూటమి అరుపులకు జాగరూకులై రోమా సైనికులు పీడింపబడకుండేలా, వీరిని నోరుమూయించుమని వారు కోరియుండవచ్చు.[34] లేదా, యేసు మెస్సీయా యని చేస్తున్న ఆ ప్రకటన వినడం వారి చెవులను బాధించినందువలన వారు అలా అడిగి యుండవచ్చు. అందుకు ప్రభువు వారిని చూచి, "వీరు ఊరకుండినయెడల ఈ రాళ్లు కేకలు వేయునని మీతో చెప్పుచున్నాననెను" (లూకా 19:40).

రెండవది, ఆ నాయకులు కలతచెందారు. ప్రభువైన యేసును అపకీర్తి పాలుచేయడానికి వారు ప్రతిమూలనుండి ప్రయత్నించారు. అయితే ప్రయోజనం అప్పటికి లేకుండాపోయింది. తమ ప్రయత్నాలు ఎలా "నిష్ ప్రయోజనమై పోయినవో చూడుడి, ఇదిగో లోకము ఆయన వెంట పోయినదని చెప్పుకొనిరి" (యోహాను 12:19). వారు కలత చెందడానికి నిజంగా ఏ కారణం లేదు. జనుల మూక అస్థిరమైనది. త్వరలోనే వారు తమ వీపులను ప్రభువువైపు తిప్పబోతున్నట్టున్నారు.

ఈ ఊరేగింపు ఒలీవ కొండ దక్షిణ చరియను చుట్టివచ్చింది; కెద్రోను లోయలోనికి దిగడానికి సిద్ధంగా ఉంది (లూకా 19:37 యోహాను 18:1 చూడు). క్రిందనున్న సంపూర్ణమైన విశాల దృశ్యాన్ని ప్రభువు తిలకించి, దుఃఖంలో మునిగిపోయారు (లూకా 19:41). "ఆయన పట్టణమునకు సమీపించినప్పుడు దానిని చూచి దాని విషయమై యేడ్చి - నీవును ఈ నీ దినమందైనను సమాధాన సంబంధమైన సంగతులను తెలిసికొనినయెడల నీకెంతో మేలు, గాని యిప్పుడవి నీ కన్నులకు మరుగుచేయ బడియున్నవి" (లూకా 19:42).[35] యెరూషలేము మెస్సీయాగా ఆయనను అంగీకరించి యుండినట్టయితే, అది సమాధానాన్ని కనుగొనియుండేదే, గాని పరపక్షద్వేషము దాని కన్నులకు అంధత్వం కలుగజేసింది (మత్తయి 13:15). శాంతిని అనుభవించేదానికి బదులు, యెరూషలేము నాశనాన్ని చవిచూడబోతుంది:

> (ప్రభువు) నిన్ను దర్శించిన కాలము నీవు ఎరుగకుంటివి గనుక నీ శత్రువులు నీ చుట్టు గట్టుకట్టి ముట్టడివేసి, అన్ని ప్రక్కలను నిన్ను అరికట్టి, నీలోనున్న నీ పిల్లలతోకూడా[36] నిన్ను నేల కలిపి నీలో రాతిమీద రాయి నిలిచియుండనియ్యని దినములు వచ్చునని చెప్పెను (లూకా 19:43, 44).

విపత్కరమైన ఈ ప్రవచనం నాలుగు దశాబ్దాలలోపే-రోమా సైన్యం పట్టణాన్ని ముట్టడి వేసినప్పుడు నెరవేరింది. క్రీ.శ 70లో, టైటస్‌చే పట్టణం 143 దినాలు ముట్టడిలో ఉంది. ఆరు లక్షలమంది యూదులు చంపబడ్డారు. వేలాది మంది చెర పట్టబడ్డారు. దేవుడు యెరూషలేముకు "దర్శన కాలాన్ని" ప్రసాదించాడు: తన కుమారుని ద్వారా ఆయన ఆ పట్టణాన్ని దర్శించాడు (యోహాను 14:19), అయితే ఆయన్ని గుర్తించడానికి అది నిరాకరించింది. కడకు, పోగొట్టుకున్న ఆ అవకాశానికి అది భయంకరమైన వెల చెల్లించుకోవలసి వచ్చింది.

ప్రభువు శత్రువులు కలతచెందారు, ఆయన ఏడ్చారు; జనసమూహమైతే సెలవు దినపు మూడ్‌లో నిలిచియుంది. ఆ ఊరేగింపు కొండ చరియ మీదుగా లోయలోనికి కెద్రోను వాగును దాటింది. తరువాత పట్టణపు గుమ్మములను ఎక్కింది. వారు యిరుకైన

మార్గములగుండా వెళ్లుతున్నప్పుడు, పట్టణమంతయు "ఈయన ఎవరు?" (మత్తయి 21:10) అని అడుగగా, జనసమూహము, "ఈయన గలిలయలోని నజరేతువాడగు ప్రవక్తయైన యేసు అని చెప్పిరి" (మత్తయి 21:11).

ఆ జనసమూహము దేవాలయంలోనికి దూసుకుంటూ వచ్చినప్పుడు, ఉల్లాసము వారిని బాగా పట్టియుండవచ్చు. క్రీస్తు తన రాజ్యాన్ని స్థాపించే సమయం అది తప్పక అయ్యుండాలి! దానికి బదులు, ప్రభువు (ప్రతిదాని వైపు కలయజూచి) "చుట్టు సమస్తమును చూచి, సాయంకాలమైనందున పండ్రెండు మందితో కూడా బేతనియకు వెళ్లెను" (మార్కు 11:11). ప్రజలు ఎంతగా ఆశ్చర్యపడి నిరాశచెందియుంటారో! "రేపు! రేపు ఆ రోజైయుండవచ్చు"నని వారు చెప్పుకొనియుండవచ్చు!

## పునరుద్ధరణకు అవకాశం

## (మత్తయి 21:12-17; మార్కు 11:12ఎ, 15-19; లూకా 19:45-48)

### అవకాశము ప్రసాదింపబడింది (మత్తయి 21:12-15; మార్కు 11:12, 15-17; లూకా19:45-47)

మరు ఉదయము మరల ప్రభువు బేతనియ నుండి యెరూషలేమునకు ప్రయాణం చేశారు (మార్కు 11:12ఎ), ఈ సారి నిశబ్దమైన ప్రయాణం. ఆయన గమ్యం దేవాలయం. తన బహిరంగ పరిచర్య ఆరంభంలో ఆయన దేవాలయాన్ని శుద్ధీకరించారు (యోహాను 2:13-17);[37] ఇప్పుడు మరల ఆయన శుద్ధీకరించబోతారు.[38] ఆ దేశపు సమస్యలలో ప్రధానమైనది దేవునితో సరియైన సంబంధాన్ని కోల్పోవడమైయుంది - చెడిపోయిన వారి ఆరాధనా విధానమే దానికి రుజువైయుంది.

> యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయు వారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చువారి బల్లను గువ్వలమ్మువారి పీఠలను పడద్రోసి-నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను (మత్తయి 21:12, 13).

సహజమైన భక్తి లేదనడానికి మరొక సూచన ఏమంటే-జనుల కొరకు తెరువబడిన ప్రాంగణం పట్టణంలో ఒక భాగము నుండి మరి యొక భాగమునకు వెళ్లు దగ్గర దారిగా మార్చుకున్నారు. క్రీస్తు దాన్ని నిలిపి వేశారు. "ఆయన దేవాలయము గుండ ఏ పాత్రయైనను ఎవనిని తేనియ్యకుండెను" (మార్కు 11:16).[39]

దేవాలయమును శుద్ధీకరించిన మీదట ప్రభువు బోధింపసాగారు (మార్కు 11:17; లూకా 21:37 కూడా చూడు). "జనసమూహమంతయు ఆయన బోధకు బహుగా ఆశ్చర్యపడ్డారు" (మార్కు 11:18). "గుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకు రాగా ఆయన వారిని స్వస్థపరచెను" (మత్తయి 21:14). దేవాలయములో స్వస్థపరచిన సంఘటన యిది ఒక్కటే.

అంతకు ముందు రోజు, క్రీస్తు తన రాజ్యాన్ని స్థాపించక పోయినందుకు కొందరు నిరాశచెంది యుండవచ్చు, అయితే సాధారణ ఉత్సాహం కొనసాగింది. తమ తల్లిదండ్రులతో పాటు దేవాలయమునకు వచ్చిన పిల్లలు,[40] యింతకు ముందు యెరూషలేములో నిండిని మాటలనే/ప్రతిధ్వనించ సాగారు. "దావీదు కుమారునికి జయము" అని "దేవాలయములో కేకలువేయుచున్న చిన్న పిల్లల ..." అరుపులు వినిపిస్తున్నాయి (మత్తయి 21:15బి).

### అవకాశము తిరస్కరింపబడింది (మత్తయి 21:15-17; మార్కు 11:18, 19; లూకా 19:47, 48)

"కాగా ప్రధానయాజకులును శాస్త్రులును ఆయన చేసిన వింతలను, – దావీదు కుమారునికి జయము అని దేవాలయములో కేకలు వేయుచున్న చిన్నపిల్లలను చూచి కోపముతో మండిపడి" (మత్తయి 21:15ఎ, బి) "వీరు చెప్పుచున్నది వినుచున్నావా?" (మత్తయి 21:15సి, 16ఎ) అని ఆయనను అడిగిరి. "అందుకు యేసు – వినుచున్నాను; బాలుర యొక్కయు చంటి పిల్లలయొక్కయు నోట స్తోత్రము సిద్ధింపజేసితివి అను మాట మీరెన్నడును చదువలేదా?" అని వారితో అన్నారు (మత్తయి 21:16బి).[41]

"ఆయన జరిగించిన ఆశ్చర్య కార్యములన్నిటినిబట్టి" యూదా మతాధికారుల హృదయాలు కరిగిపోయేదానికి బదులు, ఆయనను నశింపజేయడానికే వారు మరింత నిశ్చయం చేసికొన్నారు (మార్కు 11:18; లూకా 19:47). ఏదియెలాగున్నా, ఆయనపైనున్న ప్రజాభిమానాన్ని చూచి కలతచెందారు (మార్కు 11:18). "ప్రజలందరు ఆయన వాక్యమును వినుటకు ఆయనను హత్తుకొనియుండిరి గనుక ఏమిచేయవలెనో వారికి తోచలేదు." (లూకా 19:48); అందువలన ఆయనను పగటిపూట బంధించలేక పోయారు. రాత్రులైతే ఆయన ఎక్కడ ఉండినది వారికి తెలియక బంధించలేక పోయారు.[42]

పగలంతా ప్రభువు బోధించుతూ ఉండేవారు.[43] సాయంకాలమైనప్పుడు ఆయన దేవాలయమును విడిచి బేతనియకు తిరిగివచ్చేవారు (మత్తయి 21:17; మార్కు 11:19 చూడు).[44]

## ఫలములు ఫలించుటకు అవకాశము

## (మత్తయి 21:18-22; మార్కు 11:12-14, 20-26)

నాటిక మధ్యలో, ఒక వింతైన సంఘటన జరిగింది. జరుగుతున్న దానికి సంబంధంలేనట్టు అది కన్పిస్తుంది. యూదా దేశానికి సంబంధించి ఈ సంభవము ఒక ఆక్షేపించే పాఠంగా ఉందని వ్యాఖ్యాన కర్తలు సాధారణంగా అంటారు.

### అవకాశము యివ్వబడింది (మత్తయి 21:18, 19; మార్కు 11:12-14)

సోమవారం ఉదయాన, యేసు యెరూషలేమునకు వెళ్లుచుండగా, "ఆయన ఆకలిగొని"యున్నారు (మార్కు 11:12; మత్తయి 21:18). ఆ దినపు మొదటి భోజనానికి

ముందు ఆయనయు, ఆయన శిష్యులును బేతనియని విడిచినట్టున్నారు.

"ఆకులుగల ఒక అంజూరపు చెట్టును దూరము నుండి చూచి, దానిమీద ఏమైనను దొరుకునేమో అని వచ్చెను" (మార్కు 11:13ఎ).[45] "అది అంజూరపు పండ్ల కాలము కాదు" అని మార్కు సూచించాడు (మార్కు 11:13సి); పస్కాపండుగ మార్చి చివరన లేదా ఏప్రిల్ మొదటిలో వస్తుంది. అంజూర పండ్ల కాలము మే చివరిన లేక జూన్ మొదట్లో ఆరంభమౌతుంది.[46] చెట్టున ఆకులున్నాయి గనుక పండ్లు కూడా ఉంటాయని ప్రభువు తలంచారు. రూలు ప్రకారం, ఆకులకు ముందు పండ్లు ఆరంభిస్తాయి. ఆకులున్న చెట్టు తినడానికి వీలుగా ఉండే తొలిఫలములు ఫలిస్తాయని చాటుతుంది.

దానికి భిన్నంగా, క్రీస్తు చేరువకు, వచ్చి చూడగా, "ఆకులు తప్ప మరేమియు కనబడలేదు" (మార్కు 11:13బి). "అందుకాయన–ఇక మీదట ఎన్నటికిని నీ పండ్లు ఎవరును తినకుందురు గాక అని!"[47] దాన్ని శపించారు "ఇది ఆయన శిష్యులు విన్నారు" (మార్కు 11:14; మత్తయి 21:19 మరియు మార్కు 11:21లను చూడు).

**అవకాశము తృణీకరింపబడింది (మత్తయి 21:20–22; మార్కు 11:20–26)**

మరు ఉదయమున, యేసును ఆయన శిష్యులును తిరిగి ఆ మార్గమున పోతున్నారు. వారు ఆ అంజూరపు చెట్టునొద్దకు వచ్చినప్పుడు, "అది వేళ్లు మొదలుకొని యెండియుండుట చూచిరి" (మార్కు 11:20). చావనున్న చెట్టు ఎండిపోడానికి వారాలు, నెలలు పట్టుతుంది. మొదటి కొన్ని ఆకులు ఎరుపుగా తిరుగుతాయి, తరువాత ఎక్కువ ఆకులు, చాలాకాలమైన తరువాత చెట్టుపూర్తిగా చస్తుంది. అయితే ఆ అంజూరపు చెట్టు మాత్రం తెల్లవారేసరికి ఎండి పోయింది.

ఒక అద్భుతం జరిగింది అనేది విదితమే, అది ఒక వింతైన అద్భుతం. ఆయన శిష్యులు ఆశ్చర్యపడ్డారు. "అప్పుడు పేతురు ఆ సంగతి జ్ఞాపకమునకు తెచ్చుకొని – బోధకుడా, యిదిగో నీవు శపించిన అంజూరపు చెట్టు ఎండి పోయెనని ఆయనతో చెప్పెను" (మార్కు 11:21). ప్రభువు ఎందుకు ఆ అద్భుతం చేశారో రచయితలు తెలుసికోగోరారు కాని ఆయన దాన్ని ఎలా చేశారో ఆ సంగతిని తన శిష్యులు తెలిసికోగోరారు (మత్తయి 21:20).

విశ్వాసపు శక్తిమీద ప్రభువు గతంలో చేసిన ఉపదేశాన్ని కొంత యిక్కడ తిరిగి ఆయన జ్ఞాపకం చేశారు (మార్కు 11:22–24; మత్తయి 21:21, 22; మత్తయి 17:20ని చూడు[48]). ఇతరులను క్షమించుటను గూర్చిన కొంత హెచ్చరికను ఆయన యిక్కడ చేర్చారు (మార్కు 11:25, 26). ఆయన చెట్టును శపించినది, మనుష్యులను శపించవచ్చుననే భావం వారికి కలుగుతుందేమో, అది కలుగకూడదనే ఆయన ఈ సందేశాన్ని యిక్కడ చేర్చినట్టున్నారు.

మనం ఈ విషయాన్ని యిక్కడతో విడిచిపెట్టవచ్చు. కాని క్రీస్తు చేసిన అద్భుతములలో దీని వంటిది మరేదీ లేదు. తక్కినవి కనికరపు అద్భుతాలు, యిదైతే తీర్పుకు సంబంధించిన అద్భుతం. సందర్భంలో పెట్టి చూస్తే, "కార్యరూపంలోని ఉపమానంగా" దీన్ని చూడడం కష్టం కాదు.[49] అంజూరపు చెట్టుకును, యేసు యెరూషలేములో సంధించడానికి

ప్రయత్నిస్తున్న జనులకును అసాధారణమైన సామ్యముంది. “ఈ అంజూరపు చెట్టు, అది చూపించే నటనలు, ఫలితాల సూన్యత, మరియు దాని తీర్పు మిగిలిన చెట్లునుండి వేరు పడడంలో యూదా జనాన్ని పరిపూర్ణంగా సూచిస్తుందని చదువరి గ్రహించకపోవడం అరుదుగా ఉంటుంది”అని J. W. McGarvey రాశాడు.[50] పస్కాపండుగ కొరకైన సిద్ధపాటు హడావుడిలో ప్రభువు చుట్టబడియున్నారు. అది గాఢమైన భక్తికి రుజువైయుండ వలసింది, కాని (మన లేఖన భాగంలోని భాషను ఉపయోగించాలంటే) “ఆకులు తప్ప మరేమియు లేదు” (మార్కు 11:13).

వ్యక్తిగతమైన వర్తింపుకు యిది కష్టమయ్యింది కాదు. ప్రభువైన యేసును వెంబడించేవారముగా, మనలో ప్రతి ఒక్కరు “ఫలాలు ఫలించాలని” బైబిలు బోధిస్తుంది (మత్తయి 7:19; మార్కు 4:20; యోహాను 15:2, 8, 16; రోమా 7:4; గలతీ. 5:22, 23లను చూడు). ప్రభువు మన జీవితాలవైపు చూచినప్పుడు, “ఆకులు తప్ప మరేమియు లేని” పరిస్థితిని ఆయన చూచే అవకాశముంది; కదా?

## ముగింపు

ఈ పాఠం పోగొట్టుకున్న అవకాశాలను చర్చించింది. ముందు పొడవుగాను వెనుక పొట్టిగాను తన జుట్టును వింతగా అమర్చుకున్న ఒక స్త్రీగా గ్రీకులు ఈ అవకాశాన్ని చిత్రిస్తారు. ఆమె సమీపించుచుండగా తన జుట్టు పట్టుకొని ఈడ్చుకు పోవచ్చుగాని, ఆమె వెళ్లిపోయేటప్పుడు, అలా కుదరదని వారు సూచిస్తారు. అశ్రద్ధ చేసిన అవకాశాలు శాశ్వతంగా పోయాయని ఈ చిత్రము ఉదాహరిస్తుంది. ప్రతి అవకాశము ముఖ్యమైనది. అయితే వీటిని మనలో ఎవరును పోగొట్టుకో కూడదని నా ప్రార్థన:[51]

- క్రీస్తునందు విశ్వాసముంచే అవకాశాన్ని.
- దేవుని స్తుతించే అవకాశాన్ని.
- ఆత్మసంబంధంగా క్రొత్తగా చేయబడే అవకాశాన్ని .
- దేవునికొరకు ఫలములు ఫలించే అవకాశాన్ని.

ప్రభువువారి వ్యక్తిగతమైన పరిచర్యలో, చివరి వారపు కార్యకలాపాల సంగ్రహాన్ని లూకా 21:37, 38 యిలా యిస్తుంది: “ఆయన ప్రతిదినము పగటియందు దేవాలయములో బోధించుచు రాత్రివేళ ఒలీవలకొండకు వెళ్లుచు కాలము గడుపుచుండెను. ప్రజలందరు ఆయన మాట వినుటకు దేవాలయములో ఆయనయొద్దకు పెందలకడ వచ్చుచుండిరి.” తరువాత కొన్ని పాఠాలలో, “మంగళవారం, ప్రశ్నల మహాదినము” అనే వాటిలో ఒక దాన్ని వివరంగా చదువుదాం.

## నోట్సు

ఈ పాఠానికి రెండు పేర్లలో దేనినైనా పెట్టుకోవచ్చు: "లోకాన్ని మార్చిన ఎనిమిది దినాలు" "లెక్కించడం ఆరంభమయ్యింది."

ఈ పాఠంలోని ప్రతి మెయిన్ పాయింటు ఒక ప్రసంగానికి ఆధారం చేసికోవచ్చు. బేతనియాలో విందు వచ్చే సంచిక మొదట్లో కన్పిస్తుంది. "విజయోత్సవపు ప్రవేశం క్రైస్తవ లోకానికి ప్రియమైనది. ఫలించని అంజూరపు చెట్టు వేషధారణకు వ్యతిరేకంగా హెచ్చరికకు, ప్రభువుకొరకు ఫలించు ప్రోత్సహమునకు ఉపయోగించవచ్చు: "ఆకులు తప్ప ఏమియు లేవు."

"ఆమె తాను చేయగలిగినది చేసింది" (మార్కు 14:8) అనేదానిమీద ప్రసంగించ వచ్చు; ప్రత్యేకించి స్త్రీలు ప్రభువు కొరకు "ఏమి చేయగలరో" చెప్పవచ్చు. "ఇది ప్రభువునకు కావలసియుంది" (లూకా 19:31, 34). ప్రభువు మన తలాంతులను, సమయాన్ని, సొత్తును ఎలా వాడుకొనగలరో ప్రసంగించవచ్చు. నశించినవారి పట్ల మనకు అక్కరలేని స్థితిని – యెరూషలేము పట్ల ప్రభువు ఏడ్చిన దానితో తారతమ్యాన్ని చూపవచ్చు. ("నరకానికి జోగే లోకంలో కంటి తడిలేని "సంఘము" అని ఒక వ్యక్తి ప్రసంగించాడు.) "రాళ్లు కేకలు వేస్తాయి" అనేది బైబిలు శిలావస్తు శాస్త్రం మీద ప్రసంగించవచ్చు.

---

సూచనలు

[1]యేసుని ఆఖరి దినాలపై పాఠంలో, భాషా సహాయం కొరకు యూదుల దినాలకు బదులుగా నేటి దినాల పేర్లను ఉపయోగిస్తాను (మధ్యరాత్రిలో ఆరంభమై అంతమగు దినాలు). [2]Richard Rogers, *The Life of Christ and His Teaching* (Lubbock, Tex.: Sunset International Bible Institute External Studies Department, 1995), 59. [3]ప్రభువు పరిచర్యను గూర్చి తెలిపే అధ్యాయాలలో, ఈ ముగింపు దినాల అనుభవాలకు దాదాపు 40% వినియోగించబడిందని హెస్టర్ అన్నాడు (H. I. Hester, *The Heart of the New Testament* [Liberty, Mo.: Quality Press, 1963], 187). [4]యెరూషలేము ప్రభువును అంగీకరించి యుంటే ఎలాగుండేది? మనకు తెలియదు. నిరాకరించడమే అంతమైయున్నట్టు మనకు తెలుసు. (B. S. Dean, "An Outline of New Testament History," *Truth for Today* [March 1992]: 24). [5]"క్రీస్తు జీవితం, 1"లో యూదుల పండుగల చార్టు చూడు. [6]"Paschal" అనగా "పస్కాకు సంబంధించిన" అని అర్థం. [7]మూడు పండుగ దినాలకు లక్షలాది మంది ప్రజలు వస్తారట – వీటిలో ముఖ్యమైనది పస్కా పండుగ. [8]శ్రోతలకు అర్థమైయే దానిని ఉపయోగించు. [9]"అవసరమైన "పొస్టర్స్‌ను" తగిలించారు [10]"మరణము సమీపించినప్పుడు" అనే పాఠమును చూడు.

[11]మత్తయి, మార్కు, లూకాలు – యెరికోనుండి వెంటనే విజయోత్సవంతో యెరూషలేములో ప్రవేశించడానికి వెళ్లారు (మత్తయి 20:29; 21:1; మార్కు 10:46; 11:1; లూకా 19:28, 29). బేతనియలోని భోజనాన్ని గూర్చి మత్తయి మార్కులు దాఖలు చేయలేదు. [12]దేశపటం చూడు. [13]యూదుల క్యాలండరు ప్రకారం మొదటి నెల 14వ తేదీ సాయంకాలం పస్కా భోజనాన్ని చేస్తారు. ప్రత్యేకమైన ఆ సంవత్సరంలో, ఆ తేదీ శుక్రవారం, సబ్బాతుకు ముందు రోజు వచ్చినట్టుంది (యోహాను 19:31). ప్రభువు సబ్బాతు దినాన ప్రయాణం చేయడని తలంచుతూ, పస్కా భోజనానికి ఒక వారం సబ్బాతుకు ముందు వచ్చినట్టున్నారు. [14]భోజనం సీమోను యింట. మరియ, మార్తలు కూడా అక్కడ కన్పిస్తారు. మార్త పరిచారం చేస్తుంది (యోహాను 12:2). [15]మార్త, మరియ, లాజరులకు సీమోను తండ్రియై యుండవచ్చునని కొందరు వ్యాఖ్యాన కర్తలంటారు. [16]దీనిని లూకా 7:36–50లో అత్తరు పూసిన దానిని ఒక్కటేయని తలంచకూడదు. కొన్ని వివరాలు ఒక్కటిగానే ఉన్నా, యివి వేరైన సంఘటనలు – స్థలము, సమయము, సందర్భము, పాలుపొందినవారు, ఫలితాలు వ్యత్యాసమైనవి. [17]దీన్ని విమర్శించింది యిస్కరియోతు యూదా (యోహాను 12:4, 5). [18]"క్రీస్తు జీవితం 5లో,"

“నీ అత్తరు బుడ్డిని పగుల గొట్టావా?” అనే పాఠాన్ని చూడు. [19]“బైబిలు చరిత్రయొక్క సంక్షిప్త వర్ణన” అనే బి. ఎస్. డీన్ రచనను చూడు. [20]మనకు తెలిసినంత వరకు కౌన్సిల్ ఈ పథకాన్ని నిర్వహించలేదు. వారి రక్తపిపాస యేసును సిలువవేయడం వలన తీరింది.

[21]ఇది వారములో మొదటి దినం, అది యూదులకు విశ్రాంతి దినం తరువాత వారపు పని ఆరంభ దినం అనేది మనస్సులో ఉంచుకో. పట్టణం కార్యకలపాలతో నిండియుంది. [22]“క్రీస్తు జీవితం, 1ని” చూడు. [23]బేత్పగే బేతనియకు సమీపంలో ఉంది. [24]మత్తయి రెండు జంతువులను గూర్చి చెప్పితే, తక్కిన వారు ఒకదాన్ని గూర్చియే చెపుతున్నారు. [25]ప్రభువు దాన్ని కోరుకోడంలో యింతకు ముందు దానిమీద ఎవడును కూర్చుని యుండడు (మార్కు 11:2). [26]ప్రభువు గాడిద పిల్లను ఎన్నుకొంది – యింతకమునుపు దాని మీద ఎవరూ ఎక్కియుండలేదని కాబోలు (మార్కు 11:2). పని చేసే జంతువు పవిత్రమైన పనికిరాదని పలువురు తలంచుతారు (సంఖ్యా. 19:2; ద్వితీయో. 21:3; 1 సమూ. 6:7లను చూడు). [27]దావీదు కంచరగాడిదమీద సొలొమోను పట్టాభిషేకం జరిగే సమయంలో స్వారి చేశాడు (1 రాజులు 1:33). – ఈ సమయంలో నెరవేర్చబడిన ప్రాథమిక ప్రవచనం జకర్యా 9:9; అయితే భాషావాడుక యెషయా 62:11 నుండి వచ్చింది. – సీమోను అనేది యెషయా 62:11 నుండి వచ్చింది. [28]గౌరవించుటకు “రెడ్ కార్‌పెట్టు” వేస్తారు. [29]హోసన్న అనేది “రక్షించు” అని అర్థమిచ్చునట్టి హెబ్రీ పదం (Orville E. Daniel, *A Harmony of the Four Gospels*, 2d ed. [Grand Rapids, Mich.: Baker Books, 1996], 150).

[30]కీర్తన 118 మెస్సీయ కీర్తనగా భావించబడింది. 25, 26 వచనాలను గమనించు. 22, 23 వచనాలు క్రొత్తనిబంధనలో తరచుగా కోట్ చేయబడ్డాయి. ఉదాహరణకు మత్తయి 21:42; అపొ. 4:11. [31]“హల్లెల్” అనేది హెబ్రీ పదం –“స్తుతించుట’ ’ అని దాని అర్థం. [32]యూదుల మనస్సులో, ఖర్జూరపు మట్టలు విజయము, ఆనందాన్ని సూచిస్తుంది. “ప్రకటన 4,” ట్రూత్ ఫర్ టుడే (మే 1999): 38. [33]లూకా 19:39లో ఫిర్యాదు చేసినవారు పరిసయ్యులు. [34]పండుగ దినాల్లో కల్లోలం రేగుతుందేమోనని యెరూషలేములో రోమా సైనికుల సంఖ్య గొప్పగా పెరుగుతుంది. విజయోత్సవంతో ప్రభువు పట్టణంలోనికి ప్రవేశించి నప్పుడు, రోమీయులు పట్టించుకోలేదంటే, అది రాజకీయమైనదిగాక, శాంతితో జరిగించిన కార్యమేనని చెప్తుంది. [35]లూకా 13:34, 35లతో ప్రభువు ఏడ్చిన దానిని పోల్చి చూడు (మత్తయి 23:37–39 కూడా చూడు). [36]ఈ లేఖన భాగంలో “మీ పిల్లలు” అనేది యెరూషలేము నివాసులు. [37]“క్రీస్తు జీవితం, 1ని” చూడు. [38]మత్తయి, లూకాలు – విజయోత్సవపు ప్రవేశంతో దేవాలయం శుద్ధీకరించడాన్ని కలిపి వేశారు. మార్కు మాత్రం దేవాలయాన్ని శుద్ధీకరించేపని మరుసటి దినాన జరిగినట్టు తేటపరచాడు (మార్కు 11:1, 11, 12, 15). ఆదివారముననే ప్రభువు ఆ పని ఎందుకు చేయలేదు? ఆదివారం ఆయన వచ్చే సమయానికే సాయంకాలమయ్యింది. అక్కడ వ్యాపారం చేసే కొందరు అప్పటికే సర్దుకొని యిండ్లకు పోయినట్టు కొందరంటారు. ఆదివారం పరిస్థితి చూచుకొని సోమవారం శుద్ధీకరించినట్టు మరి కొందరంటారు. ఈ ప్రశ్నకు జవాబు మనకు తెలియదు. [39]గ్రీకు పదం పాత్రలను సూచిస్తుంది. [40]మరియ యోసేపులతో ప్రభువు దేవాలయానికి వచ్చినట్టు (లూకా 2:41–51), ఈ పిల్లలు తమ తల్లిదండ్రులతో కూడా వచ్చినవారు.

[41]ఈ కొటేషన్ కీర్తన. 8:2 లోనిది. [42]వారి చిక్కు సమస్యను త్వరలో యూదా పరిష్కరించ బోతాడు. [43]గ్రీకులు యేసుని వెతకడమును (యోహాను 12:20–50) కొందరు పొందిక వర్ణనలో చూపారు. [44]ఆ వారపు దినాల్లో రాత్రులందు ప్రభువు ఉండే స్థలాన్ని మార్చుతున్నట్టున్నారు (లూకా 21:37 చూడు). ఆయనను పట్టుకొనడానికి కష్టంగా ఉండడానికై అలా చేసియుండవచ్చు. [45]చెట్టు మీద పండ్లున్నది లేనిది ప్రభువు తెలియకపోవడం – దైవికమైన – కొంతహక్కును ప్రభువు వదులుకొని వచ్చియున్నాడనడానికి రుజువైయుంటుంది (ఫిలిప్పీ 2:6, 7) – ఈ సందర్భంలో ఆయన సర్వజ్ఞత (మత్తయి 24:36 కూడా చూడు). [46]మత్తయి 24:32 చూడు. కొన్ని సార్లు ఆగష్టులో గాని సెప్టెంబరులోగాని తరువాత పంట వస్తుంది. [47]సోమ, మంగళ వారాల్లో జరిగిన సంగతులను మత్తయి ఏకంగా చేర్చాడు. అందువలన “వెంటనే అంజూరపు చెట్టు ఎండి పోయెను” అని రాశాడు (మత్తయి 21:19). [48]“క్రీస్తు జీవితం. 4ను” చూడు. [49]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 250. [50]“ఈ ఉపమానాన్ని అలా ధైర్యంగా మనం వర్తింప చేయకూడదు. అలాటి వర్తింపును ప్రభువు ఉద్దేశించినట్టు ఏ సూచనా లేదు’ ’ అంటూ మెగ్గార్వే చేర్చాడు (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* [Cincinnati: Standard Publishing Co., 1914], 581-82).

[51]ముగిస్తుండగా ముఖ్య అంశాలను రివ్యూ చేయాలి.